
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 20 అక్టోబర్ 2025 పేజీలు : 14





2 లో..

ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

## సాగర్ పర్యటన ముగించుకుని తిరుగు

# ప్రయాణమైన ఏపీ గవర్నర్

### పట్టణంలో రెండు రోజుల పటిష్టమైన పోలీసుల బందోబస్తు



నాగార్జునసాగర్ అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి)

నాగార్జునసాగర్ రెండు రోజుల పర్యటన ముగించుకుని ఆదివారం తిరుగు ప్రయాణమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, నాగార్జునసాగర్ సందర్శనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ కుటుంబ సమేతంగా శనివారం మధ్యాహ్నం హెలిప్యాడ్ ద్వారా సాగర్ బీసీ గురుకుల రెసిడెన్షియల్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ ల్యాండింగ్ ప్రాంగణం కు చేరుకున్నారు వీరికి నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జాయింట్ ...మిగతా 2లో



## జర్నలిస్టులకు ఘనంగా సన్మానం

సమాజానికై కలం పట్టిన వారికి కృతజ్ఞతలు

జర్నలిస్టులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత

తెలంగాణ ఉద్యమ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్

2 లో..

2



## ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



## నేటి విద్యార్థులే రేపటి మన భవిష్యత్తు

ప్రతి విద్యార్థి పై టీచర్లకు సునిశిత పరిశీలన ఉండాలి

రూ.కోటి 50,లక్షల సొంత నిధులతో మెరుగైన సదుపాయాలతో మర్రిగూడలో కేజీబీవీ

విద్యార్థులను ప్రోత్సహించడానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ముందుంటుంది

నియోజకవర్గంలో ఉన్న 18 రెసిడెన్షియల్ స్కూళ్ల సమస్యలు పరిష్కరిస్తాం

మహాలక్ష్మిలందరికీ ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన రాజగోపాల్ రెడ్డి దంపతులు

7 లో..

## స్థానికులకు కూర్చునే బల్లలు ఏర్పాటు

నాంపల్లి, అక్టోబర్,19(ప్రజా జ్యోతి):మండలంలోని తుంగపాడు గ్రామ పంచాయతీ పరిధిలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి నేతాల రాజు స్థానికులకు కూర్చునే బల్లలు తన సొంత ఖర్చులతో రూ. 60వేలు వెచ్చించి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బల్లలు గ్రామ పెద్దలకు, యువతకు సేద తీరుతూ సౌకర్యంగా ఉన్నాయని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19(ప్రజాజ్యోతి)**

:రైతులు మార్కెట్‌కు తీసుకువచ్చిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని దుబ్బ తండలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.భారత దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో శ్రీరాంసాగర్ గోదావరి జలాలు వస్తున్నాయి అంటే అది కేవలం దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి వలనే రైతులకు గుర్తు చేశారు.రైతులు తేమలేని ధాన్యాన్ని తీసుకొచ్చే విధంగా నిర్వాహకులు చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్, 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ నాగు నాయక్,టిఎంసి శ్వేత, సి ఓ ఉమారాణి, ఆర్ పి ఎల్లోరా, రైతులు రవి, రమేష్, వెంకన్న, పాండు, చందు, వీరు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

### దీపావళి ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలి

### తమ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది

### చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ దీపావళి పండుగ

### రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్

**నల్గొండ అక్టోబర్ 19(ప్రజా జ్యోతి)**

ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఒక్కో దీపాన్ని వెలిగిస్తూ చీకటిని తరిమేసినట్టుగానే..మనుషుల్లో అజ్ఞానమనే చీకటిని తొలగిస్తూ..జ్ఞాన వెలుగులు నింపే ఈ దీపాల పండుగ దీపావళి" అని మంత్రి పేర్కొన్నారు. ఈ దీపావళి ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలనీ,ఆ లక్ష్మీదేవి కృపాకటాక్షాలతో ప్రతి ఇల్లు సకల శుభాలు, పాడి పంటలు, సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో వెల్లివిరియాలనీ ఆకాంక్షి ంచారు. పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు తమ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. పిల్లలు,పెద్దలు పటాకులు కాల్చేటప్పుడు ప్రభుత్వం సూచించిన జాగ్రత్తలు పాటిస్తూ..ఈ దీపావళి పండుగ అత్యంత ఉత్సాహంగా జరుపుకోవాలని సూచించారు. రాక్షస సంహారంతో చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ పురస్కరించుకుని మరొక్కమారు ప్రజలకు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జర్నలిస్టులకు ఘనంగా సన్మానం

### సమాజానికై కలం పట్టిన వారికి కృతజ్ఞతలు

### జర్నలిస్టులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత

### తెలంగాణ ఉద్యమ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్



**చిట్యాల అక్టోబర్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

సమాజ సమస్యలను వెలుగులోకి తేవడంలో, ప్రజల గళాన్ని పాలకులకు వినిపించడంలో, నిజాన్ని నిష్పక్షపాతంగా



అందించడంలో పాత్రికేయులు పోషిస్తున్న సేవలను గౌరవిస్తూ ఈ "ఆత్మీయ సన్మాన కార్యక్రమం" ను నిర్వహిస్తు న్నామని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కునూరు సంజయ్ దాస్ గౌడ్ సాత్విక దంపతులు కూతురు క్లింకార తో కలిసి పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజానికై కలం పట్టిన జర్నలిస్టుల కృషిని గుర్తించి, వారికి మనసారా కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ప్రజల కోసం కలం పట్టి నిజాన్ని వెలిబుచ్చే పాత్రికేయులు సమాజానికి మార్గదర్శకులు. మీ సేవలు గౌరవనీయమైనవి, గుర్తింపుకు మించి ప్రజల విశ్వాసానికి నిలువెత్తు ప్రతిరూపం. "ఈ రోజు మేము అభినందనలు తెలుపుతున్నది కేవలం వ్యక్తులకు కాదు, బాధ్యతతో నడిచే ఒక పుణ్య వృత్తికి." సత్యం కోసం ప్రయత్నించిన వారికి మనఃపూర్వక వినమ్రత పాత్రికేయుల ప్రతిభకు గౌరవ వందనం. జర్నలిస్టుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం నేడు జరిగిన జర్నలిస్టుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో మీడియా ప్రతినిధులను సన్మానించడం జరిగింది. సమాజ సమస్యలను ప్రజలకు చేరవేసే బాధ్యతాయుత పాత్రలో పనిచేస్తున్న పాత్రికేయుల సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాత్రికేయులకు శాలువాలు, స్మృతిచిహ్నాలు మరియు అభినందన పత్రాలు అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పాటి మోహన్ రెడ్డి, మూడ వేణు మెండే వెంకన్న యాదవ్, రేగొండ వేణుమాధవ్, కంభంపాటి సతీష్, మూడ వెంకటాద్రి, చెన్నోజు చంద్ర శేఖర్, గు%శీ%డ్లపల్లి వెంకన్న, పోకల కరుణాకర్, చికిలం మెట్ల మెహర్ బాబు, చెరుపల్లి శ్రీనివాస్, అమరోజు వెంకన్న, కూనూరు మధుగౌడ్ పాల రాకేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణమైన ఏపీ గవర్నర్

### పట్టణంలో రెండు రోజుల పటిష్టమైన పోలీసుల బందోబస్తు

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ నారాయణ అమిత్ లు గవర్నర్ దంపతులకు పుష్పగుచ్ఛం మిచ్చి ఘన స్వాగతం పలికారు ఆ తర్వాత వీరు పోలీసుల గౌరవ వందనం స్వీకరించరు అనంతరం అక్కడి నుంచి నేరుగా స్థానిక లాంచి స్టేషన్ కు బయలుదేరి నాగార్జున కొండను సందర్శించరు అక్కడ పురావస్తు శాఖ మ్యూజియాన్ని సందర్శించి అక్కడి బుద్ధుని విశేషాలు తెలుసుకున్నారు.ఆ తర్వాత సాయంత్రం తెలంగాణ పర్యాటక శాఖ విజయ విహార్ అతిథి గృహంలో బస చేశారు,వీరి రాక సందర్భంగా పట్టణంలో రెండు రోజులు పోలీసుల కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు,తిరిగి ఆదివారం ఉదయం నాగార్జునసాగర్ ప్రాజెక్టు, బుద్ధవనాన్ని సందర్శించి మధ్యాహ్నం మూడు గంటలకు తిరిగి ఆంధ్రప్రదేశ్ కు హెలిప్యాడ్ ద్వారా బయలుదేరారు,రెండు రోజులు కుటుంబ సమేతంగా సాగర్ పర్యటన ముగించుకుని తిరిగి పయనమైన గవర్నర్ కు బిసి గురుకుల పాఠశాల ఆవరణలో హెలిప్యాడ్ వద్ద నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,వీడ్కోలు పలికారు,ఈ పర్యటనలో భాగంగా పలువురుపలువురు వీడ్కోలు పలికారు.



# గీత పని వారలకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

-గీత పనివారాల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు

-పట్టణ అధ్యక్షుడు వల్లపు దాసు కృష్ణ



హుజూర్ నగర్ అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి)

గీత పని వారాలను అన్ ఆర్గనైజ్ వర్కర్లుగా గుర్తించి ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి వారికి ప్రయోజనాలు పెంపొందించాలని గీత పనివారాల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు వల్లపు దాసు కృష్ణ అన్నారు. గీత పనివారాల సంఘం 68 వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సంఘం జెండాను నాయకుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గీత కార్మికుడికి భీమా ఆరోగ్య ప్రయోజనాలు చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గీత కార్మికుల కుటుంబాల సభ్యులకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలలో ప్రత్యేక కేటాయింపులు జరపాలని డిమాండ్ చేశారు. గీత పనివారు సామాజికంగా ఆర్థికంగా వెనకబడి ఉన్నారని వారికి ప్రత్యేక ప్రయోజనాలు చేకూర్చే తమ సంఘం ఉద్యమిస్తుందన్నారు .కార్యక్రమంలో నాయకులు దొంత గాని సత్యనారాయణ, సోమ గాని కృష్ణ, బాలే బోయిన సత్యనారాయణ, కోలా మట్టయ్య, చేన్న గాని సైదులు,బత్తిని శీను, దొంతగాని వెంకటేశ్వర్లు,బత్తిని మల్లయ్య,ప్రసాద్,శంభు లింగం తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి వేళ శ్రీనివాస్ యాదవ్ దంపతుల వితరణ

## మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాలు అందజేత

మిర్యాలగూడ, అక్టోబర్ 19,( ప్రజాజ్యోతి ):



వెలుగులు నింపే దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజేశారు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ దంపతులు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఆనవాయితీగా జరుగుతున్న ఈ వితరణ కార్యక్రమాన్ని ఈ ఏడు కొనసాగించటం ఆనందంగా ఉందన్నారు. కోడి కూయకముందే వేకువ జామున లేచి, ఎండనక వాననకా పట్టణాన్ని శుభ్రంగా ఉంచేందుకు విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బంది సేవలు గొప్పవని, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. చిరు కానుకగా కార్మికులకు నూతన వస్త్రాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవాన్ నాగరాజు,సిబ్బంది ఉన్నారు.

# విమర్శలు మాని పాలకులు అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

## - మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ,అక్టోబర్ 19,( ప్రజాజ్యోతి ):



రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకులు పనిచేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం సిపిఎం కార్యాలయంలో నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పాలకులు ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకోవడం సరైనది కాదన్నారు.మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాసేవ మరిచిపోయి తిట్ల పురాణం వల్లించడం, ఆరోపణలు చేసుకోవడం పట్ల ప్రజలు అసహ్యించు కుంటున్నారన్నారు. బాధ్యతగా ఉండి సేవలందించి, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన పాలకులు వాటిని విస్మరించడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రంలో పేద వర్గాలు అనేక ఇబ్బందులుఎదుర్కొంటున్నారని ముఖ్యంగా సొంత ఇల్లు లేక అల్లాడిపోతున్నారని, పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సంఘాల నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు చేసి అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఎక్కువ మంది సిపిఎం అభ్యర్థులు గెలిచేలా ప్రణాళిక రూపొందించా లని సూచించారు. దీనికోసం కార్యకర్తలు క్షేత్రస్థాయిలోపనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, ఆయా మండలాల కార్యదర్శులు శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రొండి శ్రీనివాస్, జటంగి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, రేమీడాల పరశురాములు, పోలబోయిన వరలక్ష్మి, అయూబ్,తిరుపతి రామ్మూర్తి, ఎండి అంజద్, దయానంద్, గోవర్ధనా, కరిమున్నిసా తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో స్వాములకు అన్న ప్రసాద వితరణ

అనంతగిరి, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి)

మండల కేంద్రంలో తెలంగాణా శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షా ధారణ స్వాములకు ఆదివారం



నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పదమూడవ (13) రోజు సుమారుగా 430 మందికి పైగా స్వాములు భిక్ష స్వీకరించినారు.ఈ కార్యక్రమం లో కొండపల్లి వాసు గురుస్వామి, గాదం లింగయ్య,యరసాని మన్మధ కుమార్,ఆశీర్వాదం స్వామి, కిరణ్ స్వామి,వెంకటేశ్వర రావు,పి.నరసింహారావు,గాదం శ్రీను,కొమెర వెంకన్న,గంధం శివాజీ తదితర స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మిర్యాలగూడ, అక్టోబర్ 19,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ పట్టణం లోని స్థానిక నవజ్యోతి పాఠశాలలో ఆదివారం జన విజ్ఞాన వేదిక మిర్యాలగూడ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ గోపాలం శివన్నారాయణ సుమారు 270 మంది పక్షవాతం, ఫిట్స్, బిపి షుగర్ వ్యాధిగ్రస్తులైన పేద రోగులకు పరీక్షలు నిర్వహించారు.కోల ప్రకృత్, దివ్య లు రోగులకు నాలుగు నెలలకు సరిపడా మందులను ఉచితంగా అందజేశారు. తిరిగి ఫిబ్రవరి 15న వైద్య శిబిరం నిర్వహిస్తామని, ఉచితంగా మందులు అందజేస్తామని ఏ అవకాశాన్ని మిర్యాలగూడ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు పాదూరు రమణారెడ్డి, సత్యనారాయణరావు, కృష్ణమూర్తి లు కోరారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లుగా ప్రశాంతి, వేదశ్రీ, శోభ, నసీమా, శ్రీనివాస్, కృష్ణారావు, శ్రీనివాస్ రెడ్డి, అమరయ్య కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఐకేపీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):**

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని దాసాయిగూడెం లో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.రైతులు ప్రభుత్వ నిబంధన ప్రకారం తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల



కర్ణాకర్ రెడ్డి, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్, టిఎంసి శ్వేత, సి ఓ ఉమారాణి, అధ్యక్షులు శిరీష, ఆర్ పి సైదమ్మ, కమిటీ సభ్యులు పద్మ, శాంతమ్మ, నిర్మల, రైతులు పాల్గొన్నారు.

# చెరువుగట్టు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**నార్కట్ పల్లి, అక్టోబర్ 19 ( ప్రజా జ్యోతి):**



నార్కట్ పల్లి మండలంలో విషాదం చోటుచేసుకుంది. చెరువుగట్టు గ్రామానికి చెందిన మేకల వెంకటరెడ్డి బైక్ పై వెళు తుండగా మరోవైపు బైకుబలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకట్ రెడ్డి తీవ్ర గాయాలతో అక్కడక్కడేమృతి చెందాడు ప్రమాదంలో మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. శతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు స్థానిక ఎస్సై డి.క్రాంతి కుమార్ తెలిపారు.

# సమాజ సేవలో ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ

## విద్యా , వైద్యం,క్రీడా ,సాంస్కృతిక రంగాల్లో సొసైటీ భాగస్వామ్యం

## సభ్యుల గౌరవం పెంచే విధంగా సొసైటీ కార్యవర్గం కృషి....అధ్యక్షుడు డా. రామారావు

## ఎల్డర్స్ రిక్రియేషన్స్ సొసైటీ వార్షిక జనరల్ బాడీ సమావేశం

**కోదాడ టౌన్, అక్టోబర్ 19( ప్రజా జ్యోతి):**

సమాజ సేవలో కోదాడ ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ భాగస్వామ్యం అవుతుందని సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఏటుకూరి రామారావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని ఎల్డర్స్ రిక్రియేషన్ క్లబ్ లో నిర్వహించిన వార్షిక జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా, వైద్యం, క్రీడా సాంస్కృతిక రంగాల్లో అభివృద్ధికి సొసైటీ సహకారం అందిస్తుంది అన్నారు. విజ్ఞానం, వినోదం, ఆనందం, ఆరోగ్యం అంశాలే సొసైటీ కి ప్రధాన సూచికలు అన్నారు. సమాజంలో సభ్యుల గౌరవాన్ని పెంచే విధంగా ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ కృషి చేస్తుందన్నారు వార్షిక జనరల్ బాడీ సమావేశంలో కార్యదర్శి నివేదికను చదివి వినిపించగా సభ్యులందరూ చప్పట్లతో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సలహాదారు డాక్టర్ జాస్తి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చిన్నపరెడ్డి, ఉపాధ్యక్షులు ఆవుల రామారావు, రామినేని శ్రీనివాసరావు, కోశాధికారి తోట రంగారావు, జాయింట్ సెక్రెటరీ ఎండి జాకీర్, ఇమ్మడి రమేష్, ఈసీ మెంబర్లు పెదనాటి వెంకటేశ్వరరావు, తుమాటి సురేష్ రెడ్డి, మాదాల శ్రీధర్, కనగాల బ్రహ్మయ్య, రిటైర్డ్ డిటి రమణ రావు, పారా సీతయ్య, డాక్టర్ అశోక్ కుమార్,చంద్రశేఖర్, సట్టు నాగేశ్వరరావు, గంధం బంగారు తదితర కోర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.








# కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టేందుకే బాకీ కార్డుల పంపిణీ

## వెలుగుపల్లి లో కాంగ్రెస్ బాకీ కార్డును పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు

**తుంగతుర్తి, అక్టోబర్ 19,(ప్రజా జ్యోతి):**

అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని బిఆర్ఎస్ పార్టీ వెలుగు పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లెపాక రాములు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సూచనలతో మండల కమిటీ



ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లెపాక రాములు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకే బాకీ కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు. గడిచిన 22 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపిటిసి మట్టపల్లి కవిత,నాయకులు గుడిపాటి వీరయ్య, యాకోబు, సోమేష్, పరమేష్, పాలబిందెల మల్లయ్య, లింగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానీ కీ 50 కిలోల బియ్యం సాయం చేసిన గౌటె లక్ష్మణ్.

రాజాపేట, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి) గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన రాజపేట కొత్త కాలనీలో వాసాలమర్రి చంద్రయ్య కి ఫౌండేషన్ అధినేత గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఎర్ర గోకుల జస్వంత్, వెంకటేష్, డప్పు రాజు, సున్నంబట్టి రాజు, వరిమడ్ల కనకయ్య, గౌటే ప్రశాంత్, గౌటే కృష్ణ, గౌటే అరుణ్, గౌటే భాస్కర్, దార్ల కనకరాజు, గిర్క బాలకృష్ణ, కాజా దార్ల నరేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కుమ్మర సంఘం జిల్లా కార్యవర్గానికి నియామక పత్రాలు అందజేత..

## రాజకీయంగా ఎదుగుతేనే అభివృద్ధి సాధ్యం..

**భువనగిరి అక్టోబర్ 19**

(ప్రజాజ్యోతి)కుమ్మరులు అన్ని రంగాలలో ఎదుగుతేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర కుమ్మర,సంఘం ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్ కోశాధికారి,ఆమంచి రాజలింగం ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం లు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్ లో యాదాద్రి భువనగిరి,జిల్లా కుమ్మర సంఘం నూతన కమిటీ కి నియామాకపు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు,ఎన్నికలలో అవకాశం ఉన్నచోట తప్పనిసరిగా మనం పోటీలో నిలవాలని సూచించారు. కుమ్మరి హక్కుల సాధన కోసం రాబోవు,రోజులలో కార్యచరణ సిద్ధం చేస్తామని తెలిపారు. నియామకపు పత్రాలు అందుకున్న వారిలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ ప్రధాన కార్యదర్శి దరిపెల్లి ప్రవీణ్ కోశాధికారి తాడూరు ఆంజనేయులు అసోసియేట్ అధ్యక్షులు తాడూరి వెంకటేశం వృత్తిదారుల విభాగం జిల్లా అధ్యక్షులు చిన్నగారి కృష్ణ ఉద్యోగ విభాగం అధ్యక్షులు తాడూరి సత్యం లీగల్ సేల్ విభాగం అధ్యక్షులు తాడూరి బాల మల్లేష్ రాజకీయ విభాగం అధ్యక్షులు మార్పాకుల బిక్షపతి జీవిలికపల్లి వెంకట్ లతో పాటుజిల్లా ఉపాధ్యక్షులు చినగారి బలరాం లకు



నియామాకపు పత్రాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర రాజకీయ విభాగ అధ్యక్షులు రాచకొండ కృష్ణయ్య వృత్తిదారుల విభాగం అధ్యక్షులు గుండాల గోవర్ధన్ యువత విభాగం అధ్యక్షులు ఏరుకొండ శ్రీనివాస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు కుమ్మంబటి సత్యనారాయణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎగిరిశెట్టి వీరయ్య రాష్ట్ర కార్యదర్శి జిల్లాల శంకరయ్య

# మృతుని కుటుంబానికి 50కిలోల బియ్యం సాయం స్వాతి చికెన్ సెంటర్ కేదారి.

**రాజాపేట, అక్టోబర్ 19, (ప్రజా జ్యోతి)**

రాజాపేట లోని కొత్త కాలనీ లో మరణించిన వాసాలమర్రి చంద్రయ్య కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి 50 కిలోల బియ్యం ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు శ్రీను, మహేష్ రాజు, ప్రశాంత్, అవినాష్, ప్రవీణ్ రాజు, చింటూ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి

**కోదాడ టౌన్, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):**

ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని కోదాడ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సంఘ భవనం నందు ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలు వేసి సాంప్రదాయంగా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. నాయి బ్రాహ్మణ సంఘం కోదాడ అధ్యక్షులు ఆలేటి గోపి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం పెద్దలు పాల్గొని మాట్లాడుతూ సంపూర్ణమైన ఆరోగ్యాన్ని అందించే ఆయుర్వేద వైద్యానికి ఆద్యుడు భగవాన్ ధన్వంతరి అని ఆయన సమాజానికి అందించిన ఔషధ సేవలను స్మరించారు. ఆయన ఆశయలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ఆయన చూపిన బాటలో నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ఆలేటి గోపి,నాయి బ్రాహ్మణ ప్రముఖులు సురభి నరసయ్య, ఆలేటి పెద్ద సత్యనారాయణ, పాలూరు సత్యనారాయణ, ఆలేటి చిన్న సత్యనారాయణ, గుడిమల్ల శ్రీహరి, ఆలేటి వెంకటేశ్వర్లు, వినకొల్లు శ్రీనివాస్,పిన్నెల్లి మురళి,



మునగపాటి శ్రీను, తూముల రాంబాబు, తాడేపల్లి శ్రీనివాస్, ఆలేటి సహదేవ్, మార్కాపురం శంకర్, ఆలేటి సాయి కృష్ణ, తాడేపల్లి రాము, తాడేపల్లి అజయ్, సతీష్. అంజి, తూముల శివప్రసాద్,గురుస్వామి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**వలిగొండ అక్టోబర్ 19(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అరుర్ పీఏసిఎస్ ఛైర్మెన్ చిట్టిడ వెంకట్ రాం రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని అరుర్, జంగారెడ్డిపల్లె, అప్పారెడ్డిపల్లె, గంగాపురం, గురునాదుపెల్లి, వెంకటాపురం, ముద్దాపురం, చిత్తపురం, గోపరాజుపెల్లి, మొగిలిపాక గ్రామాలలో పీఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని మధ్య దళారీలకు అమ్మి నష్టపోవద్దని, ధాన్యాన్ని నాణ్యతగా చేసి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఆయన అన్నారు. అనంతరం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలు రెడ్లరేపాక, పహిల్వాన్ పురం, టేకులసోమారం,సంగెం, వర్కట్ పల్లి, గోకారం, జాలుకాల్వ, బుర్లగడ్డ, నెమిలకాల్వ, లోతుకుంట, నర్సాయగూడెం, వేములకొండ , దుప్పెల్లి, నర్సాపురం, ఎం తుర్కపల్లి, వెల్వర్తి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు



కేంద్రాలను స్థానిక మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బీమా నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాకిటి అనంతరెడ్డి, చిట్టిడి జనార్దన్ రెడ్డి, నూతి రమేష్, చెరుక తిరుపతమ్మ, కీసర రాం రెడ్డి, బద్దం సంజీవ రెడ్డి, కాసుల కృష్ణ, తుర్కపల్లి సురేందర్, షెమ్మయ, ఆవుల నరసింహ, ఏపిఎం అంజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, పిఏసిఎస్ డైరెక్టర్ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యానికి చిహ్నం గ్యార్వీ ఉత్సవం - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ, అక్టోబర్ 19,( ప్రజాజ్యోతి ):**

ఐకమత్యానికి గ్యార్వీ ఉత్సవం చిహ్నంగా ఉంటుందన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). ఆదివారం పట్టణంలోని ఉమ్మడి బాపూజీ నగర్ 7వ వార్డులో నిర్వహించిన గ్యార్వీ ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు ప్రత్యేక ఆనవాయితీగా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించటం అభినందనీయమన్నారు. వారితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు (దువా) నిర్వహించారు. ఈ వేడుకల్లో తాజా మాజీ కౌన్సిలర్లు పాతూరి ప్రసాద్, కొమ్మన నాగలక్ష్మి (సీతక్క), కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, కాంగ్రెస్ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**రాజాపేట, అక్టోబర్ 19, (ప్రజా జ్యోతి)**



రాజపేట మండల కేంద్రంలోని రేణిగుంట పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. పిఏసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, నిబంధనలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాకళ్ల ఉపేందర్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజుగౌడ్, మాడోత్ విఠల్ నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్లు జెల్ల బిక్షపతి, మర్ల నాగరాజు, గుంటి కృష్ణ, ధర్మ గోపాల్ రెడ్డి,, జెన్నపల్లి ప్రభాకర్ రెడ్డి, ర్యాకల నరసింహులు, కత్తుల అంజిరెడ్డి, మాడోత్ నర్సింగ్, గొల్లపల్లి భాగ్య, మండల నాయకులు, రైతులు, పిఏసిఎస్ సిబ్బంది సెక్రటరీ సిల్వేరు శేఖర్ గౌడ్, మండల రైతులు పాల్గొన్నారు. మండలంలో రాజపేట, బొందుగుల, సోమారం, లక్ష్మక్కపల్లి, కుర్రారం, పాముకుంట, రేణిగుంట సింగారం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, గౌటే లక్ష్మణ్, మేడిశెట్టి సురేందర్, రామ్ గళ్ళ శ్రీను, అంకతి రమేష్, కరాటే మాస్టర్ నీరటి బాల నరసయ్య, ఆడేపు శ్రీశైలం, దాచేపల్లి రాజు, అంకతి బాలయ్య, ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు మీడియా ఇన్చార్జి ఇంజ నరేష్ తదితరులున్నారు. కార్యక్రమం సందర్భంగా చైర్మన్ భాస్కర్ రెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను సత్కరించారు.

# నిరుద్యోగులు జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలి

## మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):**

నిరుద్యోగులు మెగా జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ పట్టణంలో సబ్



రిజిస్ట్రార్ కార్యాలయం వెనుక పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ వద్ద ఇరిగేషన్,కమాండ్ ఏరియా డెవలప్మెంట్,ఆహార,సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారధ్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కరపత్రం ను సూర్యాపేట పట్టణంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ నెల 25వ తారీఖున జరిగే మెగా జాబ్ మేళా కు సూర్యాపేట నియోజకవర్గం నుండి నిరుద్యోగ యువత ప్రతి ఒక్కరు వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ సాకారంతో ఉద్యోగాల కోసం హైదరాబాద్ వెళ్ళకుండా ఉండాలనే ఉద్దేశంతో 150 ప్రైవేట్ సంస్థలు,2వేల నుండి 5వేల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. సూర్యాపేటలో 6 డిగ్రీ,3 ఎస్సి,ఎస్టీ,బిసి కాలేజీలు,వివిధ ప్రైవేట్ కాలేజీ యాజమాన్యంతో మాట్లాడి అత్యధిక యువతను జాబ్ మేళాకు తీసుకెళ్తామని చెప్పారు. ఈ జాబ్ మేళా కు పదవ తరగతి,ఇంటర్,ఐటిఐ,డిప్లమా, డిగ్రీ,ఎంబీఏ,బీటెక్,పీజీ,ఫార్మసీ అర్హతలు కలిగి వయసు18 నుండి 40 సంవత్సరాల వరకు ఉండాలన్నారు. సూర్యాపేట జిల్లా యువతకు ఇది ఒక మంచి అవకాశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ,మాజీ జెడ్పిటిసి చింతమల్ల రమేష్, దండు మైసమ్మ దేవాలయం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, పందిరి మల్లేష్, సాయి నేత, నాగు నాయక్, చిలుముల సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుర్రారంలో ఘనంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహణ.



**రాజాపేట, అక్టోబర్ 19, (ప్రజా జ్యోతి)**

రాజాపేట మండలం కుర్రారం గ్రామంలో హ్యాండ్ ఆఫ్ హోప్ సౌజన్యంతో ఆలేరు బిట్టు డిజిటల్ పాకాల క్రిస్టఫర్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కురారం గ్రామంతో పాటు పరిసర ప్రజలు సద్వినియోగం చేసుకొని కృతజ్ఞతలు చెప్పారు. తహసిల్దార్ ఇంద్రకర్ అనిత కార్యక్రమాన్ని ప్రారంభించి నిర్వాహకులను అభినందించారు. దంత, కంటి, పిల్లల, స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులు ఉచిత వైద్య సేవలు అందించారు. అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చి ఉచిత మందులను అందజేశారు. రక్త, ఈసీజీ, ఎక్రేస్, బిపి, షుగర్, కీళ్ల నొప్పులు పరీక్షలు ఉచితంగా చేపట్టారు. రాజపేట మండలం తో పాటు ఇతర జిల్లాల్లో కూడా వైద్య సేవలు అందించాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమం వైద్య శిబిరం టీం లీడర్ జంగ జయరాజ్, పాకాల దీక్షిత్ పాల్, ఎర్రగుంట అనిల్, కుర్రారం గ్రామ మాజీ ఉపసర్పంచి బూత్కూరు నరసింహారెడ్డి, ఎర్రగుంట ప్రభాకర్, పాండవుల ప్రభాకర్, పాండవుల బసవరాజ్, అంగన్వాడీ టీచర్ బూర్గు స్వప్న, వల్లూరి శివరాములు, ఎర్రగుంట రవి, నీల బాల నరసయ్య, మేడి శ్రీను, యాదగిరి తదితరులు సహకారాలు అందించారు. సుమారు 350 మంది వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. వైద్య సేవలు అందించిన డాక్టర్లకు పాకాల క్రిస్టఫర్ చేనేత శాలువా, జ్ఞాపకతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. ఇతర పట్టణాలకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేసి వైద్యం కొనుక్కుంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇంటి వద్దకే పైసా ఖర్చు లేకుండా ఉచిత వైద్యం అందించి ప్రాణాలను కాపాడుతున్న హ్యాండ్ ఆఫ్ హోప్ సంస్థ, ఆలేరు బెట్టు డిజిటల్ పాకాల క్రిస్టఫర్ సేవలు వెలకట్టలేనివని ప్రజలు వారిని సత్కరించారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

**వలిగొండ అక్టోబర్ 19(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

:మండలంలోని అరుర్ కు చెందిన బిఆర్ ఎస్ కార్మిక విభాగం మండల అధ్యక్షులు ఓరుగంటి స్వామి మాతృమూర్తి ఓరుగంటి అండాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం వారి దశ దిన కర్మ సందర్భముగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొని మృతురాలి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, కొడితాల నాగరాజు, జక్కిడి శ్రీనివాస్ రెడ్డి, ఐటీపాముల ప్రభాకర్, జనుకల కృష్ణ, బండ నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# గుంటీ పిచ్చయ్య ను వరించిన తెలంగాణ 'కీర్తి పురస్కార్ అవార్డ్' పొంగులేటి చేతుల మీదుగా అవార్డు

## ఘనంగా సత్కరించిన పాలకీడు విద్యుత్ ఎ ఈ పందిరి శ్రీనివాస్

**పాలకవీడు, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):**

పాలకవీడు మండలం విద్యుత్ శాఖలో లైన్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న, మఠం పల్లి మండల వాసి గుంటి పిచ్చయ్య నటన పై ఆసక్తి తో సాంఘిక,పౌరణికం వంటి వైవిధ్య బరితమైన నాటకాలలో తన ప్రతిభ నైపుణ్యలను వెలికితేశాడు, ఎన్ టీ ఆర్, ఏ ఎన్ ఆర్ ల పాత్రలు చేసిన ఆ పాత్రలో లీనమై జీవించేవాడు. కళా రంగంలో అయన చేసిన సేవలు గుర్తించిన ప్రభుత్వం,
హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మినిస్టర్స్ కోటర్స్ నందు అక్టోబర్ 13న గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ 'కీర్తి పురస్కార్ అవార్డ్ 'అందుకున్న డాక్టర్ గుంటి పిచ్చయ్యను ఆదివారం రోజున టి జి ఎస్ పి డి సి ఎల్ పాలకీడు విద్యుత్ అధికారి ఏ ఈ పందిరి శ్రీనివాస్ పాలకవీడులో తన ఆఫీస్ నందు ఘనంగా సత్కరించి అభినందించారు, గుంటి పిచ్చయ్య వివిధ రంగాలలో తన ప్రతిభ పాటలను చూపిస్తూ ఎన్నో అవార్డులు దక్కించుకొని తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు. వారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ కీర్తి పురస్కార్ అవార్డు తీసుకోవడం పట్ల శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, అమృత శ్రీ వర్షిని ఈవెంట్స్ సంస్థ అధ్యక్షులు గాయకులు డాక్టర్ పి కొండలరావు, ప్రముఖ కవి, రచయిత మిమిక్రీ కళాకారులు జి లక్ష్మణ్ కుమార్, ఎస్ ఆర్ సెవెన్ టీవీ సీఈవో శర్వానన్, తదితరులు అభినందించారు.



# నేటి విద్యార్థులే రేపటి మన భవిష్యత్తు

## ప్రతి విద్యార్థి పై టీచర్లకు సునిశిత పరిశీలన ఉండాలి

## రూ.కోటి 50,లక్షల సొంత నిధులతో మెరుగైన సదుపాయాలతో మర్రిగూడలో కేజీబీవీ

## విద్యార్థులను ప్రోత్సహించడానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ముందుంటుంది

## నియోజకవర్గంలో ఉన్న 18 రెసిడెన్షియల్ స్కూళ్ల సమస్యలు పరిష్కరిస్తాం

## మహాలక్ష్మిలందరికీ ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన రాజగోపాల్ రెడ్డి దంపతులు

**నాంపల్లి, అక్టోబర్,19(ప్రజా జ్యోతి):**

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో రూ. కోటి 50 లక్షల సొంత నిధులతో నిర్మించిన మెరుగైన మౌలిక సదుపాయాలను 9 నూతన తరగతి గదులు, 36 బాత్రూంలు, రెండు ఎకరాల ప్లే గ్రౌండ్ పనులను కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులకు కోలాటాలతో నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. విద్యార్థినులకు స్వయంగా భోజనం వడ్డించి వారితో పాటు కలిసి సహపంక్తి భోజనం చేశారు.కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ మునుగోడు ప్రజలందరిదీ...విద్యా, వైద్యం విషయంలోనే కాదు ఏ సమస్య ఉన్నా పరిష్కరించడానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ సిద్ధంగా ఉంది. మర్రిగూడ కస్తూరిబా పాఠశాల ఒక్కటే కాదు మనుగోడు నియోజకవర్గంలో ఉన్న 18 రెసిడెన్షియల్ పాఠశాలలలో ఉన్న సమస్యలను కూడా పరిష్కరిస్తాం అని తెలిపారు.

ప్రతి ఒక విద ్యార్థిని,విద్యార్థులు బాగా కష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు పేరు తెస్తూ ఈ ప్రాంతానికి కూడా పేరు తీసుకురావాలి.విద్యార్థులను ప్రోత్సహించడానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఎప్పుడు ముందుంటుంది.అదేవిదంగారాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలో తల్లిదండ్రులను కోల్పోయిన ఎంతో మంది పిల్లలకు పోస్ట్ ఆఫీస్ లో లక్ష రూపాయల డిపాజిట్ చేస్తూ సహాయం చేశారు.కొందరు నన్ను ఎంపీగా పోటీ చేయమని అన్నారు.. సేవ చేయాలంటే పదవులు అవసరం లేదు మంచి మనసుంటే చాలు

**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి కామెంట్స్.....**

నియోజకవర్గంలో మొత్తం 18 రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి .కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, పదివేల మందికి పరీక్షలు నిర్వహించి 1500 మందికి ఆపరేషన్లు చేయించాం..

త్యాగానికి మారుపేరు మహిళలు

ఈ ప్రపంచంలో తల్లి ప్రేమను మించింది లేదు. ఇప్పటి విద్యార్థులే రేపటి మన భవిష్యత్తు, వీరికి ఎంత చేసిన తక్కువే చదువుతో పాటు మానసిక దృఢత్వం, శారీరక వ్యాయామం చాలా ముఖ్యం.

చదువు విషయంలో పిల్లలపై ఎక్కువగా ఒత్తిడి తీసుకురాకూడదు.చదువుతోపాటు క్రమశిక్షణ, సమాజం పట్ల అవగాహన ను పెంపొందించాల్సిన బాధ్యత టీచర్లతో పాటు పాటు తల్లిదండ్రులకు కూడా ఉంటుంది. మద్యం, డ్రగ్స్ తో యూత్



పెడదోవ పడుతున్నారు ఒకవైపు టీచర్లు మరోవైపు పేరెంట్స్ పిల్లల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ప్రతి విద్యార్థి పై టీచర్లకు సునిశిత పరిశీలన ఉండాలి. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిగతా పాఠశాలలో కూడా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం... ఇక్కడున్న మహాలక్ష్మి లందరికీ ముందస్తు దీపావళి శుభాకాంక్షలు.తెలిపారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలి.కస్తూరిబా బాలిక పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా అన్నారు.ప్రభుత్వం వాళ్ల వేతనాలు పెంచే వరకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ప్రతినెల వాళ్ళ అకౌంట్లోకి 5000 రూపాయల చొప్పున 14 మందికి 70 వేల రూపాయలు ఇస్తాను.

# జమియత్ ఉలామా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుకి ఘన నివాళి

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్గొండ అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి)**

జమియత్ ఉలామా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు.. మాజీ ఎమ్మెల్సీ అలీమ్ ఎ దీన్ హఫీజ్ పీర్ షబ్బీర్ అహ్మద్ అనారోగ్య కారణంగా మరణించడంతో.. నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి హైదరాబాదులో వారి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా శంషుద్దీన్, నల్గొండకు చెందిన పలువురు మౌలానాలు మత పెద్దలు తదితరులు ఉన్నారు.





# అనంతగిరి నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక

## -అధ్యక్షుడిగా గుడిమెట్ల రామకృష్ణ,ప్రధాన కార్యదర్శిగా ఇరుగు వెంకటేశ్వర్లు

## -అనంతగిరి మండల చరిత్రలో అధ్యక్షునిగా వరుసగా మూడోసారి ఎన్నిక





**అనంతగిరి, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి)**

జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతామని నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడిమెట్ల రామకృష్ణ,ప్రధాన కార్యదర్శి ఇరుగు వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం జర్నలిస్టుల సంఘం యూనియన్ నాయకులు,జిల్లా మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ ఆదేశాలతో,టియుడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ కోదాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిచలం నరేష్ సూచనలతో మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా రామకృష్ణ,వెంకటేశ్వర్లకు మద్దతు తెలిపారు.వరుసగా మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన రామకృష్ణకు,రెండవసారి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వెంకటేశ్వర్లకు సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారిరువురూ మాట్లాడుతూ సమాజ సేవలో నాలుగో స్తంభంగా పిలువబడే జర్నలిస్టుల సేవలను గుర్తించాలని నిత్యం వార్తా సేకరణతో ప్రజలకు అవగాహన కల్పించి వారిని మేల్కొల్పే విధంగా జర్నలిస్టులు వ్యవహరిస్తున్న తీరు అమోఘం అని అన్నారు.అలాంటి జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా పాటుపడాలని కోరారు.నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ తమ సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొలిచలం శ్రీను,బూరా సత్యనారాయణ,మట్టపల్లి ఉపేందర్,గద్దె రాంబాబు,బెల్లంకొండ సతీష్, బానోత్ రవి,శ్రీరామ్ రవి,కొలిచలం హరిబాబు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న అయ్యప్ప స్వాముల అన్నదాన కార్యక్రమం

**మునగాల అక్టోబర్ 19 ప్రజా జ్యోతి**

మునగాల మండల కేంద్రంలోని శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి దేవాలయంలో రెండవ రోజు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో 155 మంది స్వాములు అన్న ప్రసాదాన్ని స్వీకరించారని ఆలయ కమిటీ చైర్మన్ తడక మల్ల శ్రీనివాస చారి తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమానికి బరాకతి గూడెం అయ్యప్ప భక్త బృందం 32000 రూపాయలు 41 రోజుల అన్నదాన కార్యక్రమానికి ఇచ్చారని ఆయన తెలిపారు. ఇదేవిధంగా అన్నదాన కార్యక్రమానికి దాతలు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

## నూతన వెలుగులు ఉత్సాహం నింపాలి

## దీపావళి పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ అక్టోబర్ 19(ప్రజా జ్యోతి)**

నల్గొండ జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరుపున దీపావళి పండుగశుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ఈ దీపావళి అందరిలో నూతన వెలుగులు ఉత్సాహం నింపాలని ఆకాంక్షించారు.దీపాన్ని వెలిగిస్తూ చీకటిని తరిమికొట్టినట్టుగానే మనుషుల్లో అజ్ఞానమనే చీకటిని తొలగిస్తూ జ్ఞాన వెలుగులు నింపే ఈ దీపావళి పండుగ అని అన్నారు. జిల్లా ప్రజలందరూ దీపావళి పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఏలాంటి అవాంఛనీయ సంఘటన లు చోటుచేసుకోకుండా అందరూ కలిసి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.

# సర్వేయర్ లైసెన్స్ నియామక పత్రం అందుకున్న షేక్ ఫయాజ్

**కొండమల్లేపల్లి,అక్టోబర్ 19, (ప్రజాజ్యోతి):**

కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామానికి చెందిన షేక్ ఫయాజ్ సర్వేయర్ గా శిక్షణ పూర్తి చేసుకొని సర్వేయర్ అర్హత పరీక్షలలో ఉత్తీర్ణత సాధించినందుకు సర్వేయర్ లైసెన్స్ నియామక పత్రం అందుకున్నాడు. తెలంగాణ రాష్ట్రంలో భూముల సర్వేలో సమస్యలకు అడ్డుకట్ట పడనుంది. రెవిన్యూ శాఖకు కొత్త శక్తినిస్తూ ప్రభుత్వం లైసెన్స్?డ్? సర్వేయర్లను రంగంలోకి దించింది. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడత కింద 3,465 మంది లైసెన్స్?డ్? సర్వేయర్లను నియమించింది. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ఆయా సర్వేయర్లకు సీఎం రేవంత్‌రెడ్డి లైసెన్స్‌లు అందజేశారు. ప్రతి మండలానికి నలుగురు నుంచి ఆరుగురు వరకు లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించాలనేది ప్రభుత్వం లక్ష్యం. రెండో విడతలో మరో మూడు వేల మంది శిక్షణ పూర్తి చేసుకోనున్నారు. ప్రస్తుతం భూమి కొలతలు భూ దస్త్రాల నిర్వహణశాఖలో 612 మండలాలకు సుమారు 330 మంది సర్వేయర్లే ఉన్నారు. కొన్ని చోట్ల ఒక్కొక్కరికీ మూడు మండలాల అదనపు బాధ్యతలు అప్పగించారు.



భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ – మ్యుటేషన్‌కు భూ సర్వే పటం జోడించడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. పటాల రూపకల్పనకు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున సర్వేయర్ల అవసరముంది. దీనిని దృష్టిలో ఉంచుకుని లైసెన్స్‌డ్ సర్వేయర్ల వ్యవస్థను ప్రభుత్వం తీసుకొస్తోంది. అయితే సర్వేయర్లకు సంబంధించిన విధి విధానాలు జారీ కావాల్సి ఉంది.

# అదుపు తప్పి ఆటోపల్టీ

## –ఒకరు మృతి, మరో ఆరుగురికీ తీవ్ర గాయాలు

## –పలువురికి స్వల్ప గాయాలు

నిడమానూరు, అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):ఆటో అదుపు తప్పి ఆరుగురికి గాయాలు ఒకరు మృతి చెందిన సంఘటన నిడమనూరు మండలంలోని ముప్పారం గ్రామ శివారులో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది.పోలీసులుఎస్ ఐ సురేష్ , స్థానిక ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం అనుముల మండలంలోని శ్రీనాధపురం శివారులో పత్తి తీయడానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి కూతవేటు దూరంలో ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో అల్లంపల్లి సాయిలు (60),త్రీవగాయాలై క్షతగాత్రులను సమీపంలోని మిర్యాలగూడ ఏరి ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ కత్తుల కర్రెమ్మ(58)ఆదిముళ్ల వెంకటమ్మ(59)లకు తీవ్ర గాయాలయ్యాయి.ఆటో డ్రైవర్ పరుశురాం, అల్లంపల్లి వెంకటమ్మ,పవన్, జిల్లా అంజమ్మలకు స్వల్ప గాయాలైయ్యాయి. మిగితా వాళ్లు సురక్షితంగా బయటపడ్డారు.ఈ ప్రమాదంలో అల్లంపల్లి సాయిలు 60) మీర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.





# కల్లుగీత సంఘం అభివృద్ధికి కృషిచేస్తా

**వలిగొండ అక్టోబర్ 19(ప్రజాజ్యోతి ప్రతినిధి)**



కల్లు గీత కార్మిక సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన సంఘం మండల అధ్యక్షుడు పబ్బతి మల్లేశం అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నారని, ఆ నమ్మకాన్ని వమ్ముచేయకుండా గీతా కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని, ప్రభుత్వం ప్రతి కార్మికునికి సేఫ్టీ మొకులు అందజేయాలని, ఉచితంగా బైకులు పంపిణీ చేయాలని, ప్రతి గ్రామంలో ఈత వనం పెంచడానికి ప్రభుత్వ భూమి కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రేఖల లక్ష్మీనారాయణ, పలుసం స్వామి, కొండూరు అంజయ్య, పలుసం మచ్చగిరి, పలుసం లింగం, గోపాల్, శంకరయ్య, స్వామి, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

చివ్వెంల అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):తమతో పాటు చదువుకొని ఇటీవల మరణించిన బాల్యమిత్రుని కుటుంబానికి ఆదివారం తోటి మిత్రులు ఆర్థిక సహాయం అందజేశారు.చివ్వెంల మండలం గుంపుల తిరుమలగిరి జెడ్పిహెచ్ఎస్ లో 2009– 10లో పదవ



తరగతి చదివిన నాటి విద్యార్థులంతా కలిసి ఇటీవల మరణించిన తమ బాల్యమిత్రుడు శివ శంకర్ కుటుంబానికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనం నుండి తమతో కలిసిమెలిసి చదివిన మిత్రుని మరణం బాధించిందని అన్నారు. శివశంకర్ కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరికీ మంచి జరగాలి.

## ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు:

## ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.



నడిగూడెం,అక్టోబర్ 16, ప్రజా జ్యోతి:

దీపాల కాంతులవలె తెలంగాణలోని ప్రతి ఇంటా వెలుగులు విరజిల్లాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి కోరారు.ఆదివారం పాత్రికేయులతో చరవాణిలో మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా కోదాడ నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శు భాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామని తెలిపారు.తెలంగాణలో ప్రజల చీకట్లు తొలగిపోయి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజలకు అంతా మంచి జరుగుతుందన్నారు. తెలంగాణలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో విరజిల్లాలని ఆకాంక్షించారు.ప్రశాంత వాతావరణంలో దీపావళి పండుగను జరుపుకోవాలని ప్రజలను కోరారు.